ఎస్పీ కృష్ణ కాంత్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కలువాయి: నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, మంగళవారం కలువాయి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్ మరియు రికార్డులను పరిశీలించారు. ఈ తనిఖీలో రాపూరు సీఐ సత్యనారాయణ, కలువాయి ఎస్సై సుమన్, కండలేరు ఎస్సై రామకృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 12 మార్చి, 2025 | 4 పేజీలు

ప్రభుత్వ విద్యా రంగ పునాదులు పటిష్టం చేయండి

శాసనసభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: మన బడి-మన భవిష్యత్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే ప్రశాంతి ధన్యవాదాలు తెలియచేసారు. ఆమె మంగళవారం శాసనసభలో క్షేత్ర స్థాయిలో విద్యారంగ సమస్యలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పునాది బాగుంటే భవనం పటిష్టంగా ఉంటుంది అన్నట్టు బడులు బాగుంటే విద్యార్థుల భవిష్యత్ బాగుంటుందన్నారు. పాఠశాల స్థాయి నుంచే నాణ్యమైన విద్యా బోధన అందిస్తే విద్యార్థుల భవిష్యత్ బావుంటుందన్నారు. విద్యారంగంలో విన్నూత్న సంస్కరణలు చేస్తూ ప్రజలు అధికారం ఇచ్చింది ప్రజాసేవ చేయడానికే అని చేతల్లో చూపుతున్న మంత్రి నారా లోకేష్ ని ఆమె అభినందించారు. విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులను ఒకే వేదికపై తీసుకొచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రభుత్వ విద్యా రంగాన్ని మంత్రి లోకేష్ బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. జీవో నెంబర్ 117 రద్దుతో పాఠశాల విద్యకు ఊపిరి పోశారని అలాగే మనబడి మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాల నిర్మాణ పనులు త్వరతగతిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. పాఠశాల స్థాయిలో నాణ్యమైన విద్య అందించడంపై మహారాష్ట్రలో

2లో

అసంపూర్తి గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థికసాయం

జిల్లా కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: 2019-24 మధ్యకాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశలలో అసంపూర్తిగా నిర్మాణంలో వున్న ఇళ్లను పూర్తి చేయడానికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా ఆనంద్ తెలిపారు. ఈ మేరకు గృహనిర్మాణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జారీ చేసినజి.ఓ.ఆర్టీ నెం.9, ఉత్తర్వులు అందినట్లు చెప్పారు. ఎస్సీ, బీసీ లబ్దిదారులకు50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు 75 వేలు అత్యంత వెనుకబడిన గిరిజనులకు లక్ష అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇల్లు' ఏర్పరచాలనే దృఢనిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పిఎంఎవై 1.0లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో వున్న గృహాలకు అదనంగా ఆర్థికసాయం అందించి ఆ ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించినట్లు చెప్పారు. పిఎమ్ఎవై (అర్బన్) బిఎల్సి-1.0, పిఎమ్ఎవై (గ్రామీణ్) -1.0 పి.ఎం.జన్మన్ పథకాల క్రింద ఇప్పటికే గృహాలను మంజూరు చేసిన లబ్దిదారులకు ఈఅదనపుఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం అందజేసే యూనిట్ కాస్టు రూ.1.80 లక్షలకు అదనంగా ఈ అదనపు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు లబ్దిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే

అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్దిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషిచేయాలనిసూచించారు.

జిల్లాలో 75,344 మంది లబ్దిదారులకు రూ.1199.85 కోట్లు నిధులు మంజూరు

ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయం వలన జిల్లాలో 75344 మంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలోని ఆత్మకూరులో 8467, కందుకూరులో 6159, కావలిలో 10779, కోవూరులో 8696, నెల్లూరుసిటీలో 6690, నెల్లూరురూరల్ 8400, సర్వేపల్లి 19267, ఉదయగిరిలో 6886 ఇళ్లకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్దిదారులకు 1199.85 కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయిన లబ్దిదారులందరూ జూన్ నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. లబ్దిదారులందరూ కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించు కుని సొంతింటికల సాకారం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అదే విధంగా నూతనంగా పిఎమ్ఎవై (అర్బన్) బిఎల్సి-2.0, పిఎమ్ఎవై (గ్రామీణ్) -2.0 పి.ఎం.జన్మన్ తదితర పథకాల క్రింద యూనిట్ కాస్టుగా 2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు కేంద్రం అందిస్తున్న సహకారం ఏమిటి?

- లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం ఏమిటని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి ఆయన లోక్‌సభలో పలు ప్రశ్నలు వేశారు. 2024 నుంచి రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు అనుబంధంగా కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుందో వివరించాలన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి అమలుచేస్తున్నపథకాలుతెలియజేయాలని కోరారు. డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ ద్వారా ఏదైనాపథకాలు అమలు చేయబడుతున్నాయా అని ఆరా తీశారు. ఏపీలో గత ఐదేళ్లలో, ప్రస్తుత సంవత్సరంలో డిపిఐఐటీ ద్వారా వివిధ పథకాల క్రింద మంజూరు చేయబడిన నిధుల వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. పరిశ్రమ అనేది రాష్ట్ర అంశమని, ఆయా రాష్ట్రాలు వాటి అవసరాలకు అనుగుణంగా తమ సొంత పారిశ్రామిక విధానాలను రూపొందించు కుంటాయన్నారు. అయినప్పటికీ దేశంలోని వివిధ ప్రాంతాలలో పారిశ్రామికీకరణను ప్రోత్సహించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ వంటి వాటి ద్వారా రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి, దేశీయ, విదేశీ పెట్టుబడులను పెంచడానికి కేంద్రం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ఇండియన్ ఫుట్వేర్ అండ్ లెదర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, ఈశాన్య పారిశ్రామిక మరియు పెట్టుబడి ప్రోత్సాహక విధానం, నేషనల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పైప్‌లైన్ పీఎంగతి శక్తి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటివి ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా పరిశ్రమల స్థాపనను సులభతరం చేసేలా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. డిపిఐఐటీ కింద, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ఇప్పటి వరకు వివిధ రాష్ట్రాల్లో 20 ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్లో కృష్ణపట్నం నోడ్, కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియా, ఓర్వకల్ ఇండస్ట్రియల్ ఏరియా అనే 3 ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వబడిందని చెప్పారు. గత 5 సంవత్సరాలు, ప్రస్తుత సంవత్సరంలో నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ కింద ఆంధ్రప్రదేశ్‌కు డిపిఐఐటీ 531.36 కోట్లను అందించిందన్నారు. ఎంఎస్ ఎంఈ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ని అమలు చేస్తోందని, ఈ పథకం కింద 2024-25లో ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టుల కోసం 4966.595 లక్షలు విడుదలయ్యాయని

2లో

రెవెన్యూ కలెక్షన్స్‌ను వేగవంతం చేయండి

- ఎస్ఈ విజయన్
- అదనపు విద్యుత్ లోడును క్రమబద్ధీకరించుకోండి
- జూన్ 30 వరకు 50 శాతం రాయితీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జిల్లాలోని ఇంజనీరింగ్ అధికారులు, అకౌంట్స్ విభాగపు అధికారులతో జిల్లా ఎస్.ఈ వి.విజయన్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ టెలికాన్ఫరెన్స్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరం ఈ నెలతో ముగుస్తుంది కావున అధికారులందరూ రెవెన్యూ వసూళ్లపై దృష్టి సారించాలని అలాగే రెవెన్యూ లోటును కూడా ఈ నెల డిమాండ్‌తో కలిపి వసూలు చేసి రెవెన్యూ లోటును పూర్తి చేయాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో ఆక్వా రైతులకు విద్యుత్‌ను అందిస్తున్న ఇంకా బకాయిలు ఉంటున్నాయని వెంటనే వసూళ్లు చేయాలని ఆదేశించారు. సూర్యఘర్ పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి ఇంకా ఎక్కువుగా తీసుకెళ్లాలని తెలిపారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా సోలార్ విద్యుత్ వ్యవస్థ వైపు అందరూ అడుగులు వేయాలన్నదే మన ముఖ్యమంత్రి ఆశయం అని ఆ విధంగా మనం అడుగువేస్తే విజన్-2047 భాగస్వాములు అవుతావని తెలియజేశారు. గృహ విద్యుత్ వినియోగదారులు తాము వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. జూన్ 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు, ఏపీ ఎస్పీడీసీఎల్ వెబ్ సైట్ లో గాని లేదా విద్యుత్ ఉపకేంద్రంలోని అధికారులు కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక కిలో వాట్ కు డెవలప్మెంట్ చార్జీలు 2000 రూపాయలు కట్టవలెను కానీ ఈ స్కీం కింద 1000 రూపాయల కడితే సరిపోతుంది. సెక్యూరిటీ డిపాజిట్ లో మార్పు ఉండదు కిలోవాటుకు 200 రూపాయలు కట్టవలెను. కొన్ని సంవత్సరాల క్రితం కనెక్షన్ తీసకున్న వారికి వినియోగం అప్పటితో పోలిస్తే మూడు, నాలుగింతలు పెరిగి ఉంటుంది. ఈ అదనపు లోడుతో సమస్య నెలకొంటుంది. తనిఖీల సమయంలో అధికలోడు వినియోగిస్తున్నట్లు సిబ్బంది గుర్తిస్తే జరిమానా విధిస్తున్నారు.ఈ నేపథ్యంలో వినియోగదారులు ముందుకొచ్చి సర్వీస్ క్రమబద్ధీకరించుకునేలా డెవలప్మెంట్ చార్జెస్‌లో 50 శాతం రాయితీ ఇచ్చేలా విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయం తీసుకుంది. కాబట్టి వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరడం జరిగింది. టెలికాన్ఫరెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ (జిల్లా సూర్య ఘర్ నోడల్ ఆఫీసర్) శేషాద్రి బాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పి.మురళీ పాల్గొన్నారు.

పటిష్ఠం చేయండి

(మొదటి పేజీ తరువాయి) మాజీ శిక్వాన్, ఢిల్లీలో 'శిక్షా జాగృత అభియాన్' అనే కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్న తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉపాధ్యాయులకు అధునాతన టెక్నాలజీపై శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. 2027 నాటికి మా నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం, సురక్షిత త్రాగునీరు అందించడంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కేంద్రం అందిస్తున్న సహకారం ఏమిటి?

(మొదటి పేజీ తరువాయి) చెప్పారు. టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ 7 పీఎం మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్స్ రీజియన అపెరల్ పార్కులను 2021-22 నుంచి 2027-28 మధ్య ఏర్పాటు చేసేందుకురు. 4,445తో ఆమోదించిందని చెప్పారు. అలాగే టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులను పెంచడం, ఉపాధి అవకాశాలను సృష్టించడం, ఎగుమతులను పెంచడమే లక్ష్యంగా మంత్రిత్వ శాఖ స్కీమ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్స్ పార్క్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్ఐటీపీ ఆధ్వర్యంలో నాలుగు టెక్స్‌టైల్స్ పార్కులు ఉన్నాయని, వాటిలో ఒకటి పూర్తవగా, 3 వివిధ దశల్లో ఉన్నాయని వివరించారు.

రాపూరు మండలంలో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని అదురుపల్లి, కంభలపల్లి గ్రామాల్లో పొలం పిలు స్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాపూరు మండల వ్యవసాయ అధి కారి సోము సుందరం తెలియజేసారు. ఈ సందర్భంగా రైతులకు తెలియజేస్తూ వరి పంట సాగు చేసే రైతులందరూ వరి కోత తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వివరములను నమోదు చేసుకోవ లేనని సూచించారు. కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోము సుందరం రైతులను కోరడమైనది.

ఘనంగా ఎమ్మెల్యే వివాహ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ఇంటూరి నాగేశ్వరరావు సౌజన్య వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చిన తెలుగుదేశం పార్టీ నాయకులు , అన్నా క్యాంటీన్, స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కటింగ్ భోజనాలను సొంత నిధులతో దామా మల్లేశ్వరరావు ఏర్పాటు చేశారు. కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు పెళ్లిరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని వెంకటనారాయణ బజార్‌లో దామా మల్లేశ్వరరావు సొంత నిధులతో అన్నా క్యాంటీన్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, మంగళవారం మూడు పూటలా ఉచితంగా భోజన ఏర్పాట్లు చేశారు. కోవూరు రోడ్డు లోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేకు కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి మధు బాబు, మచ్చు శ్రీనివాసరావు, షేక్ రఫీ, వడేళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, రావూరి రామ కోటయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, సుదీర్, వేణు, శివ, మనోహర్ మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నృత్య కళా కారులను అభినందించిన ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్

విశాలాంధ్ర-కావలి: కావలి నియోజకవర్గం బిలకూట క్షేత్రం కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో కావలి పట్టణానికి చెందిన సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత శిష్యులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రదర్శించిన శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. నృత్య ప్రదర్శన అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ గుంటుపల్లి శ్రీదేవి చౌదరి అభినందించారు. కళలను మరింత ముందుకు తీసుకొని వెళ్ళి కావలికి మరింత పేరు తీసుకురావాలని నాట్య గురువు గంగపట్నం లిఖితకు తెలిపారు.శ్రీ శ్రీనివాస కళ్యాణం నృత్య రూపకం ఎంతో అద్భుతంగా ఉందని తెలిపారు.అనంతరం నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు.నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడుతూ తమకు ఈ చక్కని అవకాశాన్ని కల్పించిన కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డికి, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి - శ్రీదేవి దంపతులకు, ఆలయ ఈవో అరవ రాధాక్రిష్ణకి, ఎర్ర మాల్యాద్రికి అలాగే నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు జ్ఞాపికలను డొనేట్ చేసిన శివ ప్రసాద్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పి.శివప్రసాద్ - జయంతి దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

చేమిడితిపాడు, పొట్లూరు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-గుడ్లూరు: చేమిడితిపాడు మరియు పొట్లూరు రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమములో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గత మాసం ఫిబ్రవరి 24న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పిఎం కిసాన్ రూ.2 వేలు అమౌంట్ ఇంకనూ ఎవరికి ఐనా జమకాని పక్షంలో అటువంటి రైతులు ఫిబ్రవరి 24 నుండి ఇప్పటివరకు బ్యాంక్ అకౌంట్‌కి సంబంధించిన బ్యాంక్ స్టేట్మెంట్, ఆధార్, మరియు పొలం పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో సంబంధిత రైతు సేవా కేంద్రం నందుగల గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించవలసినదిగా మనవి. ఒక కుటుంబంలో ఒక్కరు మాత్రమే అర్హులు. ఫిబ్రవరి 2019 తరువాత పొలం కొనుగోలుచేసి పీఎం కిసాన్ పథకానికి అప్లై చేసినవారు ఇప్పటివరకు అనర్హులు అని గమనించగలరు. పీఎం కిసాన్ పథకానికి ఇప్పటివరకు అర్హులు, అమౌంట్ పడుతున్న వారు తప్పనిసరిగా గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులను సంప్రదించి ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందవలయును లేనిపక్షంలో తదుపరి ఇన్‌స్టాల్మెంట్ అమౌంట్ జమకాదు అని గమనించగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు, మరియు రైతులు పాల్గొన్నారు.

కృష్ణపట్నం గిరిజన కాలనీలో సమస్యల తిష్ట

విశాలాంధ్ర-ముత్తుకూరు: కృష్ణపట్నం పెద్ద గిరిజన కాలనీలో సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. మంగళవారం మండలంలోని కృష్ణపట్నం గ్రామం పెద్ద గిరిజన కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత ప్రభుత్వ హయంలో అట్టడుగున ఉన్న పేద గిరి జనులు ఇప్పటికీ కనీస వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితులు మనం ఎన్నో చూసామన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో 50 కుటుంబాలకు ఒక వాలంటరీని పెట్టారన్నారు. కానీ ఎక్కడ కూడా గిరిజనులకు న్యాయం జరిగినటువంటి పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం గిరిజనులకు అండగా గిరిజనులకి కనీస వసతులు కల్పించే విధంగా వాళ్ళకి రేషన్ కార్డు కావచ్చు, ఆధార్ కార్డు కావచ్చు, పెన్షన్ కావచ్చు ఉండటానికి ఇల్లు కావచ్చు ఇవన్నీ కూడా ముందు అట్టడుగున ఉన్న గిరిజనలకి ఏర్పాటు చేయాలని అటువంటి ఆలోచనతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా గిరిజనుల కాలనీలన్నీ కూడా అభివృద్ధి చేసేదానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈరోజు కృష్ణపట్నం పెద్ద సంఘం నందు పర్యటించడం, వాళ్ళ కనీస వసతులు కూడా ఏర్పాటు చేసే దానికి కూటమి తరుపున అడుగుల ముందుకు వేస్తామని చెప్పి మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, సందూరి శ్రీహరి, చిన్న, గిరీష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా నాయకురాలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు పట్టణ వైస్సార్సీపీ నాయకులు ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ (బాబు) తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు కందుకూరు నియోజక వర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు లోని వారి స్వగృహంకు వెళ్లి బాబుని పరామర్శించారు. మనోధైర్యం తెలిపారు. అనంతరం వైస్సార్ సీనియర్ మహిళా నాయకురాలు తలారి ప్రసన్నకుమారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి సంతాపంగా ఈరోజు బుర్రా.మధుసూదన్ యాదవ్ ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రసన్నకుమారి కుమారుడు, కుమార్తెను పరామర్శించి మనోధైర్యం తెలియజేశారు. అన్నివేళలా ఆమె కుటుంబానికి అండగా ఉంటానని ప్రసన్న కుమారిని మేము టైగర్ అని గౌరవంగా సంబోధిస్తు ఉంటామని ఆయన అన్నారు. పరామర్శ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, సీనియర్ నాయకులు గణేశం గంగిరెడ్డి, పాశం కొండయ్య, పెయ్యల వెంకటరమణయ్య, శ్రీరామ కుమారస్వామి వైఎస్ఆర్సిపి నాయకులు ఉన్నారు.

పేద ప్రజలకు 11 సంవత్సరాలుగా బి.జె.పి చేసిందేమీ లేదు

మాజీ ఎంపీ చింతా మోహన్ ఘాటు వ్యాఖ్యలు

విశాలాంధ్ర-కావలి: భారతదేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఈవీఎంల టాంపరింగ్ తోనే ఈ దేశంలో బిజెపి చలామణి అవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , మాజీ ఎంపీ చింతా మోహన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం కావలి పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల లో పేద ప్రజలకు చేసింది ఏమి లేదని పదివేల డ్రెస్సులు కుట్టించుకుని నాలుగు పూట్ల బట్టలు మారుస్తూ చలామణి అవుతున్నారని అన్నారు. ఆయన బట్టల ఖరీదు 100 కోట్లు రూపాయలు అవుతుందని అది ప్రజల సొమ్ము అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజల కోసం ఎన్నో సంస్కరణలు తెచ్చిందని అన్నారు. ఉపాధి హామీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్లు, ఓబీసీ రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అని అన్నారు. అలానే దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల సానుభూతి వ్యక్తం చేస్తున్నారని రాబోయే జెమిలి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలానే జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హోదా అడగడంలో తప్పు లేదని ఆయన తండ్రి పేరు అడ్డం పెట్టుకుని వేలకోట్లు సంపాదించారని గత ఐదు సంవత్సరాలలో కూడా డబ్బే సంపాదనే ధ్యేయంగా పనిచేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ మూసివేసి ఆ నిధులను దుర్వినియోగం చేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అలానే ఇప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మితిమీరిన హామీలు ఇచ్చి అమలపరచలేక ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. మందుబాబుల డబ్బులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక విమానాలలో విహరిస్తూ ప్రజల డబ్బును దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు. ఆయన ఇచ్చిన హామీలకు మహిళలు ఉచిత బస్సు కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి దాపరించిందని అన్నారు.అలానే అమరావతి రాజధానికి 60 వేల కోట్లు రూపాయలు ఖర్చు పెడతామని చెప్పటం ఏమిటని మొత్తం అమరావతి లోనే ఖర్చు పెడితే మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జిల్లాలకు కూడా అభివృద్ధిని వికేంద్రీకరించాలని ఆయన కోరారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లు కూడా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చి ప్రయోజనాలు కల్పిస్తే నేడు ఎస్సీ, ఎస్టీ స్కాలర్ షిప్పులు అందక విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందన్నారు.అలానే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించే పరిస్థితి కూడా లేదని దీంతో ఆయా వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం రాజకీయాలలో డబ్బు సంచులు ఉన్నవారికి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నారని తద్వారా వారు గెలిచిన తర్వాత తిరిగి డబ్బులు సంపాదించుకునేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రజా సేవను విస్మరిస్తున్నారని అన్నారు. తద్వారా ప్రజలకు సేవలు చేసే వ్యక్తులు దూరమవుతున్న పరిస్థితి కూడా ఉందన్నారు. ఈ మార్పు ను రాజకీయ పార్టీలు గమనించాలని తెలిపారు.

నేడు వైస్సార్సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపునకు అన్ని జిల్లా కేంద్రాలలో మార్చి 12వ తేదీన బుధవారం యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినారు. అందులో భాగంగా నెల్లూరు జిల్లా యువత పోరు కార్యక్రమంలో మార్చి 12వ తేదీన ఉదయం 10 గంటలకునెల్లూరు నగరంలోని వీఆర్సి సెంటర్‌లో అంబేద్కర్ బొమ్మ వద్ద నుంచి యువత, విద్యార్థులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతోకలిసి కలెక్టరేట్ వరకు వెళ్ళి. కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయడం జరుగుతుంది. కావున ఈ కార్యక్రమములో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు యువత పాల్గొనాలని వైస్సార్సీపీ నెల్లూరు నగర ఇన్చార్జి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఔషధి పథకం ద్వారా తక్కువ ధరలకు మందులు

విశాలాంధ్ర-మనుబోలు: నరేంద్ర మోడి జన ఔషధి పథకం ద్వారా అతి తక్కువ ధరలకు మందులు పేదలకు పంపిణీ చేస్తున్నారని బీజేపీ జిల్లా నేత బోలా శీను తెలిపారు. ఈ సందర్భంగా దేశంలో కొత్తగా 5 వేల మెడికల్ షాపులను ఏర్పాటు చేసి వాళ్లకి ఉపాధి లభించడమే కాకుండా పేదలకు మందుల ఖర్చు మిగులుతుందని ప్రధాని ఇకపై దేశంలోని వైద్యులందరు జనరిక్ మందులనే ఇవ్వాలనీ, లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. గత 10 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోదీ ఈ జెనరిక్ మెడిసెన్సు ప్రవేశపెట్టి ప్రజలందరికి 50-90 శాతం మందులు నాణ్యమైన ధరకే ఇవ్వడం జరిగిందని అన్నారు.

కళవల్లలో 'పొలం పిలుస్తోంది'



విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని కళవల్ల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమము వ్యవసాయాధికారి ఎం.హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అనసూయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు అనసూయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రతి రైతుకి ఒక ప్రత్యేక విశిష్ట సంఖ్య (యూనిక్ నెంబర్)ఇవ్వడం ద్వారా వ్యవసాయాన్ని సులభతరం చేసి పారదర్శకంగా సేవలను అందించడం కోసం చేయబడుతున్న బృహత్తర్కమైన రైతు ప్రత్యేక విశిష్ట సంఖ్య (యూనిక్ నెంబర్) నమోదు కార్యక్రమం అని తెలియజేసారు. కావున రైతులు మీ సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతు ఆధార కార్డు, పట్టాదారు పాసు పుస్తకాలు, మొబైల్ నెంబర్ తీసుకొని ప్రత్యేక పోర్టల్‌లో అన్ని వివరాలు నమోదు చేసుకొన్ని తర్వాత ఒక ప్రత్యేక విశిష్ట సంఖ్య పొందవచ్చునని, తద్వారా రాబోయే రోజుల్లో వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే వివిధ రకాల పథకాలు, రాయితీలు, పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, యంత్ర పరికరాలు, పంటల బీమా, పెట్టుబడి రాయితీలు, తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి శనగ పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం శనగ పంట కాయ దశలో ఉన్నది. ఈ దశలో ఎకరాకు 13-0-45 ఒక కేజీ త్రుప్పు తెగులు ఆశించకుండా ఉండటానికి హెక్సా కొనజాల్ 400 ఎంఎల్ మరియు ఇండక్సోకార్బ్ 200 ఎల్ ఎల్ పిచ్చికారి చేసుకోవాలని సూచించారు. పశుసంవర్థక సహాయకులు మాట్లాడుతూ గేదలు ఉన్న ప్రతి రైతు కూడా పశు బీమా చేయించుకోవలసినదిగా తెలియజేశారు. ఒక గేదకు 30 వేల రూపాయలు ఇన్సూరెన్స్ కు ప్రీమియం 1,920 రూపాయలు దీనిలో ప్రభుత్వం సబ్సిడీ 1,536 రూపాయలు రైతు చెల్లించవలసింది 398 రూపాయలు మాత్రమే కావున రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పశు బీమా కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.శ్రీకాంత్ రెడ్డి మరియు పశుసంవర్థక సహాయకులు రఫీక్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించవద్దు

విశాలాంధ్ర-మనుబోలు: వరి కోత దశకు వచ్చివునందున రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించ వద్దని జిల్లా ఉద్యానవన ప్రత్యేక అధికారి ఎం.పి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మనుబోలు ఎండిఓ కార్యాలయానికి విచ్చేసి మీడియాతో మాట్లాడుతూ మనుబోలు మండలంలో 15 వేల ఎకరాలు వరి సాగు చేస్తున్నారని తెలిపారు. వరి కోతలు ప్రారంభమై నందున మండలంలో 13 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించు కోవాలని సూచించారు. ముఖ్యంగా 19,720 రూపాయలు మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించిందని అంతకు తగ్గించి విక్రయించ వద్దని సూచించారు. మిల్లర్ల వద్ద సమస్యలను పరిష్కరించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రతి రైతు రైతు భరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వద్ద తమ పేరును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జలజాక్షి, ఏవో జహీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

సోము వీర్రాజుకు సత్కారం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: ఎమ్మెల్సీగా సోము వీర్రాజు నామినేషన్ వేయడంతో ఆయనను నెల్లూరుకు చెందిన పలువురు బిజెపి నేతలు మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. నెల్లూరు జిల్లా ఓబీసీ మోర్చా కోస్తా ఆంధ్ర జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, బిజెపి కోపరేటివ్ సెల్ రాష్ట్ర కోకన్వీనర్ కోట వెంకటేశ్వర్లు, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ రాఘవేంద్ర తదితరులు సోము వీర్రాజును కలిసి అభినందనలు తెలిపారు. ఆయనను శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోము వీర్రాజు విద్యార్థి దశ నుంచే ఆర్ఎస్ఎస్, బిజెపి భావజాలంతో మెలిగారని అన్నారు. బిజెపిలో అంచలంచలుగా ఎదిగి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలను ఆదుకున్నారని పేర్కొన్నారు. ఆయనను ఎమ్మెల్సీగా ప్రకటించడం పట్ల బీజేపీ జాతీయ నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా సరస్వతి దేవి పూజ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణంలోని జెమ్స్ పాఠశాలలో మంగళవారం సరస్వతి దేవి పూజా కార్యక్రమం అంగరంగ వైభోగంగా జరిగింది.సరస్వతి దేవి విగ్రహాన్ని రంగురంగుల పూల అలంకరణతో అలంకరించి రాపూరు శివాలయం ప్రధాన అర్చకులు రామనాదేశ్వర శర్మ, సాయి శర్మ మంత్రోచ్చరణతో విద్యార్థు లతోపూజలు నిర్వహించా రు.ఈ సందర్భంగా జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మునీం ద్రా రెడ్డి మాట్లాడుతూ 2024-25 పదవ తరగతి విద్యా ర్థులు కష్టపడి ఇష్టంతో పరీక్షలు బాగా రాయాలని వారికి శుభాశీ స్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులందరికీ హాల్ టికెట్స్అందజేశారు.

విశ్వనాథ స్వామి కి పట్టు వస్త్రల సమర్పణ

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానం వద్ద స్నపన తిరుమంజనంనూతన పట్టు వస్త్రాల సమర్పణ మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగినది. స్వామి వారికి వివిధ పవిత్ర జలాలతో సుగంధ ద్రవ్యాలతో అభిషేకించడం జరిగినది. వందలాది భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదా లను స్వీకరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా సుర్తని కోటేశ్వరరావు, సుమలత దంపతులు వ్యవహరించారు.

ఫ్లైఓవర్ పై ట్రాఫిక్‌లో చిక్కుకున్న 108 అంబులెన్స్

విశాలాంధ్ర-కావలి: కావాలి ఫ్లై ఓవర్ వంతెనపై ఉదయం 8:30 టైంలో విశ్వోదయ సంస్థలకు చెందిన కాలేజీ బస్ డీజిల్ అయిపోయి మధ్యలో ఆగిపోయింది. ఈ బస్సు ఆగిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది ఉదయం కాలేజీకి పోయే విద్యార్థులు 108లో పేషెంట్ పరిస్థితి విషమంగా ఉండటంతో ట్రాఫిక్‌ని అతికష్టం మీద పోలీసు వారు చొరవ చూపి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు 108లో ఉన్న పేషెంట్ వారి బంధువులు టెన్షన్‌కి గురయ్యారు. ట్రాఫిక్‌ని క్లియర్ చేసే బాధ్యతల ట్రాఫిక్ ఎస్ఐ జానకిరామ్ రెడ్డి మరియు సిఐ గిరిబాబు చాకచక్యంగా వ్యవహరించి ట్రాఫిక్ అంతరాయం తొలగించారు పేషెంట్ బంధువులు అందరూ ఊపిరి పీల్చుకొని హాస్పిటల్‌కి తరలించారు.

నవాపేట కాలనిలో పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని నవాపేట ఎస్ సి కాలనిలో వెలసి యున్న శ్రీ పోలేరమ్మ కు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం ఉభయ దాతలు అమ్మవా రికి ప్రత్యేక పూజలు ప్రసాదాలు నిర్వహిస్తారు మంగళవాం పోలయ్య (హెచ్ పి గ్యాస్ గోడౌన్ లో పనిచేసే) ఉభయ కర్తగా పోలేరమ్మ కు వివిధ రకాల పూలతో ప్రత్యేక పూజలు, ప్రసాదములు నైవేద్యంగా అమ్మవారికి సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసా దాలు స్వీకరించారు.

మనస్థాపంతో రైతు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-కావలి: మనస్థాపం చెంది రైతు పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కావలి రూరల్ మండలం తాళ్లపాలెంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు కొన్ని సంవత్సరాల క్రితం పుచ్చల పల్లి సీతారామిరెడ్డి దగ్గర చలంచర్ల శ్రీనివాసులరెడ్డికి బాధితుడు నూకల పాటి శివప్రసాద్ రెడ్డి మధ్యవర్తి చేసి 10 ఎకరాల 32 సెంట్లు పొలంను కొనుగోలు చేయించాడు. అయితే శ్రీనివాసులు రెడ్డి అదే గ్రామానికి చెందిన మంచాల వెంకటేశ్వర్లు, యర్రబోలు శ్రీనివాసులు తన పొలంను కౌలుకు ఇచ్చాడు. అయితే కౌలుదారులు వరి పైరు వేసే వరికోత కోసుకునే సమయంలో అదే గ్రామానికి చెందిన అభిషేక్ రెడ్డి అనే వ్యక్తి ఇది మా తాతల భూమి అంటూ కొంతమందిని తీసుకువచ్చి గొడవలు పడుతున్నాడు. గత కొద్దిరోజుల క్రితం కూడా అభిషేక్ రెడ్డి ట్రాక్టర్‌తో పైరు ను తొక్కించాడని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. బాధితులు పోలీసులు ఆశ్రయించిన వెంటనే పోలీస్ వారు కేసు నమోదు చేశారు. ఇలాంటి వివాద పొలాన్ని కొనిస్తావా అంటూ తన బావ శ్రీనివాసులు రెడ్డి బాధితుడు శివప్రసాద్ రెడ్డిని అడుగుతుండడంతో మనస్థాపం చెందిన శివ ప్రసాద్ రెడ్డి తన భార్య లక్ష్మీకాంతమ్మ ఇరువురు పొలంలో పురుగులు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన వారిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించడంతో వారి పరిస్థితి విషమంగా ఉండడంతో కావలిలో ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకొని వివరాలను సేకరిస్తున్నారు.

మాతృమరణాలు, శిశు మరణాలు నివారించాలి

విశాలాంధ్ర-కావలి: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకములో భాగంగా డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం సర్వాయపాలెం పి.హెచ్.సి లో మంగళవారం గర్భవతులకు, బాలింతలకు డాక్టర్ పి.ప్రతిమ, డాక్టర్ లక్ష్మీ మాధురి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త యం. మాలకొండారెడ్డి, పి.హెచ్. యన్. శోభారాణి, సూపర్ వైజర్ శాంతమ్మ, ఎ.యన్.యమ్ లు, గర్భవతులు, బాలింతలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ పి.ప్రతిమ మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, మాతృమరణాలు, శిశుమరణాలు లేకుండా చూడడం ఈపథకం ఉద్దేశం అని, తల్లి బిడ్డ ఆరోగ్యంగా వుండాలని అనేక వైద్య సలహాలు ఇచ్చారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలు పెట్టుకోకుండా వైద్యుల సలహాలు పాటించాలన్నారు. డాక్టర్ రామ్ సెంటర్ డైరెక్టర్ కె.తాతిరెడ్డి మాట్లాడుతూ గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూచుకోవాలని, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వాలని కోరారు. సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ లింగవివక్షత వుండరాదని అవగాహన కల్పించారుతదుపరి డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ వారు ఐరన్ పోలిక్ సిరప్ కాల్షియం పంపిణీచేశారు.

రెండేళ్ల బి.ఎడ్. కోర్సుకు బదులు ఏడాది బి.ఎడ్. కోర్సు ప్రతిపాదించిందా? : ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి బి.ఎడ్ రెండేళ్లు బదులుగా ఒక సంవత్సరం బిఎడ్ కోర్సును ప్రతిపాదించింది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఆయన లోక్‌సభలో దీనిపై పలు ప్రశ్నలు వేశారు. 2014లో 1 సంవత్సరం బి.ఎడ్. కోర్సును ఆపివేసి ఇప్పుడు తిరిగి ప్రారంభించడానికి గల కారణాలు ఆరా తీశారు. బి.ఎడ్. కోర్సును అందించే సంస్థలు 2028 నాటికి బహుళ విభాగ సంస్థలుగా మారాలన్న ప్రతిపాదన ఉందా అని వివరాలు కోరారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. జాతీయ విద్యా విధానం, 2020 ప్రకారం.. 4 సంవత్సరాల మల్టీడిసిప్లినరీ బ్యాచిలర్ డిగ్రీలకు సమానమైన కోర్సు పూర్తి చేసిన లేదా ఏదొక స్పెషాలిటీలో మాస్టర్స్ డిగ్రీ పొందిన, లేదా ఆ స్పెషాలిటీలో సబ్జెక్ట్ టీచర్ కావాలనుకునే ఉపాధ్యాయ విద్యార్థుల కోసం 1 సంవత్సరం బి.ఎడ్ ప్రవేశపెట్టడం తప్పనిసరి అన్నారు. 2020 ప్రకారం, ఎన్‌సిటిఇ నిబంధనలు, 2025 పేరుతో నిబంధనలు మరియు ప్రమాణాలను రూపొందించిందన్నారు. వీటిని ఫిబ్రవరి 20 నాటి పబ్లిక్ నోటీసు ద్వారా పబ్లిక్ డొమైన్‌లో ఉంచినట్లు వివరించారు. ఎన్‌ఇపి 2020 నిర్దేశించిన ప్రకారం, ఎన్‌సిటిఇ నిబంధనలు- 2025 ముసాయిదాలో పేర్కొన్న విధంగా బి.ఎడ్. అందించే సంస్థలు 2028 నాటికి బహుళ విభాగ సంస్థలుగా మారాల్సి ఉందన్నారు. ఎన్‌సిటిఇ నిబంధనలు, 2025 ముసాయిదా దశలో ఉన్నందున ఇప్పటివరకు ఇనిస్టిట్యూషన్ల నుంచి దరఖాస్తులను ఆహ్వానించలేదని స్పష్టం చేశారు.

పంట నమోదు రైతుల జాబితా విడుదల

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని మునునూరు వారి పాలెం పంచాయతీ కార్యాలయం నందు మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం ఈ సందర్భంగా ఇందుకూరుపేట వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు రాజ్ కుమార్ మాట్లాడుతూ సిద్ధం చేయడం జరిగిందని దీనిని పంచాయతీ గ్రామసభ ఉన్నందు ఉంచుతున్నామని ఎవరివైనా పేర్లు నమోదు కాకుంటే తక్షణం తమకు తెలియజేస్తే దానిని సవరించి వారి పేరు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మునునూరు వారి పాలెం గ్రామంలో ఏడిఏ రాజకుమార్, గ్రామ సర్పంచ్ మురుకూరు జనార్దన్ రెడ్డి, నీటిపారుదల సంఘం అధ్యక్షులు మునునూరు రామ్మోహన్ రెడ్డి గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ పంట సామాజిక తనిఖీ విషయమై గ్రామసభ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పంటలో ఇప్పటివరకు నమోదు చేసినటువంటి రైతుల జాబితాను గ్రామసభలో తెలియజేసి ఇందులో ఏదైనా సవరణలు ఉన్నచో గ్రామ విఐఏకు తెలియజేసి సరి చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. ఈ పంటలో నమోదు అయినటువంటి రైతులు మాత్రమే ధాన్యం కొనుగోలుకు అర్హత కలిగి ఉంటారని కావున ప్రతి ఒక్క రైతు కూడా ఈ పంటను ముందుగా చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. అదే విధంగా ప్రభుత్వం ద్వారా దాన్యం కొనుగోలు విషయమై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గోవర్ధన్ పాల్గొనడం జరిగింది.

ధాన్యం తేమశాతంపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-నెల్లూరు: అనంతసాగరం మండలంలోని పాతదేవరాయపల్లి, కొత్తపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పాతదేవరాయపల్లి గ్రామంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా తేమశాతాన్ని బట్టి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తీసుకోవాలని మరియు పంట నమోదు జాబితాలు రైతు సేవా కేంద్రాలలో తనిఖీ కొరకు ఉంచడం జరిగిందని అందులో ఏవైనా మార్పులు చేయదలచుకుంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి భాష దివ్య శివారెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

మోదీ రాష్ట్రాన్ని మోసం చేస్తున్నాడు: చింతా మోహన్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: పార్లమెంట్లో నియోజకవర్గాల పునర్విభజన పై చర్చ సందర్భంగా తమిళుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, ఒరిస్సాకు చెందిన బిజెపి మంత్రి ధర్మేంద్ర ప్రసాద్ మాట్లాడడం ఖండిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేంద్ర మాజీమంత్రి, చింతామోహన్, స్టాలిన్ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నాను అని అన్నారు. మంగళవారం నెల్లూరు ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ కి మోడీ సపోర్ట్ ఫుల్‌గా ఉంది. అందుకే ఆయనకి 3000 సార్లు బెయిల్ వచ్చింది. జగన్ను మోడీ కాపాడుతున్నాడు. చంద్రబాబు, జగన్‌ను చెరో పక్క పెట్టుకుని, మోడీ బ్యాలెన్స్‌గా, సైకిల్ తొక్కినట్టు తొక్కుతున్నాడు. మోడీ విదేశీ పర్యటనల వల్ల భారతదేశానికి ఒరిగిందేమీ లేదు. వారానికి ఒకసారి ప్రధానమంత్రి విదేశాలకు వెళుతున్నాడు. మోడీ తన విదేశీ పర్యటనల వివరాలను మీడియాకు ఏరోజూ తెలియజేయలేదు. గత 11 సంవత్సరాల కాలంలో మోడీ ఒక్క సారీ కూడా విలేకరుల సమావేశాన్ని నిర్వహించిన దాఖలాలు నేను చూడలేదు అని చింతామోహన్ అన్నారు. గతంలో ఎందరో ప్రధానులు విదేశాలకు వెళ్లారు. వారి వెంట జర్నలిస్టుల టీంను తీసుకెళ్లేవారు. కానీ ఇప్పుడు మోడీ అఫీషియల్ విదేశీ విజిట్లో ఒక్క జర్నలిస్టు కూడా ఉండడం లేదు. ప్రధాన మంత్రి నోరు తెరిస్తే ట్రంప్ గురించి, టైగర్ ల గురించి మాట్లాడతాడు. ఆయన నిరుద్యోగ సమస్య గురించి, పేదరికం గురించి ఆలోచించడం మోడీకి కానీ వారి ప్రభుత్వ నీకు గాని లేదనినిన్న హైదరాబాదులో ఒక లెక్చరర్ ఆర్థిక సమస్యతో, నిరుద్యోగ సమస్యతో కుటుంబం మొత్తం ఆత్మహత్యకు పాల్పడింది. దేశంలో నిరుద్యోగ సమస్య ఎంత తీవ్ర స్థాయిలో ఉన్నదో లెక్చరర్ కుటుంబం ఆత్మహత్య ఒక ఉదంతం మాత్రమే. మోడీకి పదివేల జతలు బట్టలు ఉన్నాయి. ఒక్కో జత బట్టలు ఖరీదు లక్ష రూపాయలు. 100 కోట్ల విలువచేసే బట్టలు మోడీకి వుంది. రోజుకి నాలుగుసార్లు డ్రెస్సులు మారుస్తారు ప్రధాని బిజెపి ప్రభుత్వంలో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. టాక్స్‌లు దిన దినానికి పెంచుతున్నారు. దేవుడు పేరుతో ఈవీఎంల ట్యాంపరింగ్‌తో బిజెపి ఎన్నికల్లో గెలుస్తావుంది అని చింత మోహన్ అన్నారు అలాగే రాష్ట్ర విషయానికి వచ్చిన15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నెల్లూరు జిల్లా కి ఏం చేశాడు? నెల్లూరు, కావాలి ప్రాంతాల అభివృద్ధికి 5 వేల కోట్లు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. మద్యం అమ్మకాలతో వచ్చిన డబ్బుతో ముఖ్యమంత్రి చంద్రబాబు పెళ్లిళ్లకు కూడా ప్రత్యేక విమానాల్లో తిరుగుతున్నాడు. ఆడవాళ్ళు ఆర్టీసీ బస్సులు వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇంట్లో ఎంత మంది మహిళలుంటే, అంత మందికీ ఒక్కొక్కరికి నెలకు రూ.1500 ఇస్తామని ఎన్నికల ముందు కూటమి పార్టీలు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు నయాపైసా ఇవ్వలే. కూటమి ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 10 నెలలు కావస్తోంది. నెలకు 1500 చొప్పున, ప్రతి మహిళకు 15 వేలు కూటమి ప్రభుత్వం బాకీ పడ్డది. రైతులకు గిట్టుబాటు ధర లేదు. రైతులకు 20 వేల సాయం అందలేదు. పోలవరం ప్రాజెక్టు పై జ్యుడీషియల్ కమిషన్ వేయాలి. లేదా ఏసీబీ విచారణైనా జరిపించాలని కోరుతున్నాను. నెల్లూరు జిల్లా, చిత్తూరు జిల్లా, కడప జిల్లా, కర్నూలు జిల్లా, అనంతపురం జిల్లాల అభివృద్ధికి ఒకొక్క జిల్లాకు 5 వేల కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేయాలి. అలాగే శ్రీకాకుళం జిల్లా నుంచి, రాజమండ్రి వరకు వున్న అన్నీ జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. అభివృద్ధంతా అమరావతికే పరిమితం కాకూడదు 60 వేల కోట్లు రూపాయలు అప్పు తెచ్చి, ఒక్క అమరావతిలోనే ఖర్చు చేస్తున్నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు. దీన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను అని చింత మోహన్ అన్నారు. 2027లో జమిలీ ఎన్నికలు రాబోతున్నాయి. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శివ, వెంకయ్య, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మామిడిలో నల్ల తామర పురుగు నివారణపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-కలువాయి: కలువాయి మండలంలోని చింతలాత్మకూరు గ్రామంలో మామిడి తోటలు పరిశీలిస్తూ కలువాయి ఉద్యాన అధికారి మిథిలమామిడిలో వచ్చే నల్ల తామర, తేనె మంచు పురుగు నివారణ చర్యలు సూచించారు. తామర పురుగు రసం పీల్చి వేయడం వలన పూత రాలడం, కాయలపై రాతి మంగు ఏర్పడడం జరిగి కాయ నాణ్యత దెబ్బతింటుంది. దీని నివారణకు కానుగ సోపు ఏ 7.5 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలెనని, నీలం రంగు జిగురు అట్టలు అమర్చాలన్నారు. పురుగు ఉధృతిని బట్టి అసిఫెట్ ఏ1 గ్రా లీటరుకు లేదా ఫిప్రోనిల్ ఏ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలెనని తెలియజేసారు. ఫ్రూట్ కవర్స్ వాడడం వలన కాయ నాణ్యత పెంచుకోవడమే కాకుండా రసం పీల్చే పురుగుల బారి నుండి కాపాడుకోవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లను సందర్శించిన ఆర్జేడీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: కందుకూరు ప్రాజెక్ట్ పరిధిలోని వలేటివారిపాలెం మండలంలోని జెడ్ ఉప్పలపాడు, చుండి -2 అంగన్వాడీ సెంటర్లను ఆర్ జెడీ ఎస్.జయలక్ష్మి పీడీ సుశీల దేవి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ నిర్వహణ, టీహెచ్‌ఆర్ పంపిణి రిజిస్టర్స్‌ను, ఫుడ్ స్టాక్‌ను, బాలామృతం, ను పరిశీలించారు. గుడ్లను బరువు వేసి నామ్స్ ప్రకారం ఉన్నాయి అని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు సమయ పాలన పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శర్మిష్ట, సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి పాలనలో

వైసీపీ నేతల కాళ్ల కింద నలిగిపోయిన పోలీస్ చట్టాలు

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: అసెంబ్లీలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో హెూం శాఖ తాడేపల్లి, యల్లహంక ప్యాలెస్‌లలో, లోటస్ పాండ్‌లో ఉండిపోయింది. పోలీసు చట్టాలు వైసీపీ నాయకుల కాళ్ల కింద నలిగిపోయాయి. ఐఏఎస్, ఐపీఎస్‌ల హక్కులు, అధికారాలు నిర్వీర్యమై పోయాయి. ఐదేళ్లలో జరిగిన అనేక దారుణాలను కళ్లారా చూశాం. నాపైనా 18 అక్రమ కేసులు బనాయించారు. రేయింబవళ్లు పోలీస్ స్టేషన్లలో కూర్చోబెట్టారు. ఎన్నో అనుభవించాం. రాజకీయాల్లో అనేక ఆస్తులు పోగొట్టుకున్న నేను నా సొంత పొలం 2.30 ఎకరాలు అమ్ముకుంటే, దానిపైనా నాన్ బెయిలబుల్ కేసు పెట్టి స్టేషన్ లో కూర్చోబెట్టారు. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్‌కు డిసెంబర్ 2వ తేదీ, 16వ తేదీ వెళ్లాను సుమారు 14 భారీ ప్రొక్లెయిన్లు, 30 డంపర్లు అక్రమ మైనింగ్ చేస్తున్నాయి. అక్రమ మైనింగ్‌లో భాగంగా చేస్తున్న బ్లాస్టింగులతో ఇళ్లన్నీ కదిలిపోయి తాము పడుతున్న కష్టాలను చెప్పి స్థానిక గిరిజనులు బోరుమన్నారు. డిసెంబర్ 16వ తేదీన అదే మైన్‌లో సత్యాగ్రహ దీక్ష చేపట్టాను. జరుగుతున్న దారుణాలను కళ్లారా చూశాను. అక్కడి నుంచే ప్రధాన మంత్రికి, కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి, మైనింగ్ సెక్రటరీకి ఫిర్యాదులు పంపాను. జనవరి 1న స్టేట్ మైనింగ్ సెక్రటరీ అధికారి ద్వివేది స్పందించి మైనింగ్ ఆపారు. అడవిలో నేను చేపట్టిన సత్యాగ్రహ దీక్ష శిబిరాన్ని తొలగించమని పోలీసులు బలవంతం చేశారు. అప్పటికే అక్కడ నాలుగైదువందల మంది నాకు సంఘీభావంగా ఉండటంతో భయపడి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రుస్తుం మైన్ లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను గుర్తించాం. మీడియాకు కూడా చూపించాం ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు, రాష్ట్రంలో సీఎస్, డీజీపీతో పాటు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదులు పంపాం.. ఒక్కరు కూడా స్పందించి చర్యలు తీసుకోలేదు. ప్రమాదకర పేలుడు పదార్థాలపై చర్యలు తీసుకోవాలని విశాఖలోని మైన్ సేఫ్టీ అధికారి స్పందించి జిల్లా అధికారులకు సిఫార్సు చేసినా అప్పటి కలెక్టర్, ఎస్పీ పట్టించుకోలేదు. నన్ను అర్ధరాత్రి బలవంతంగా అక్కడి నుంచి లిఫ్ట్ చేశారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే మైన్ లోని క్వార్ట్జ నిల్వలను తరలించేశారు. అక్రమ మైనింగ్ పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తే తానేం చేయలేనని ఆయన చేతులెత్తేశారు. రుస్తుం మైన్ లో అక్రమంగా వెలికితీసిన క్వార్ట్జ‌ను టన్ను 35 వేలకు అమ్ముకుని వందల కోట్లు దోచేశారు. మా నియోజకవర్గంలోని సర్వేపల్లి గ్రామంలో 6 ఎకరాలకు పైగా భూములను ఎకరా రూ.35 లక్షల చొప్పున అమ్మేసుకున్నారు. అత్యంత అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు న్యాయం చేయడంతో పాటు వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందిఅని సోమిరెడ్డి రెడ్డి అన్నారు.